ప్రచురణ యోగ్యమైన

సర్వోన్నత న్యాయస్థానము

క్రిమినల్ అప్పీలు సంబంధిత అధికార పరిధి

క్రిమినల్ అప్పీలు నెంబర్. 1901/2019

( ఎస్. ఎల్.పి ( క్రిమినల్ ) నెంబర్ 8136/2018 నుండి వెలువడిన )

పునీత్ దాల్మియా ..... అప్పీలు దారుడు

మరియు

కేంద్ర నేర పరిశోధన సంస్థ, హైదరాబాద్ ..... ప్రతివాది

**తీర్పు**

**ఎమ్.ఆర్.షా,జె.**

లీవ్ అనుమతించబడినది

2. క్రిమినల్ పిటిషన్ నెంబర్. 3880/2016 నందు తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన 10.09.2018 నాటి తీర్పు మరియు ఉత్తర్వుల వలన ఆవేదన మరియు అసంతృప్తి చెంది, సి.సి.నెంబర్. 12/2013 పై చార్జి – షీట్‌కు సంబంధించిన వారిలోని అసలు నిందితుడు, తన వ్యక్తి గత ఉనికి /హాజరీ మినహాయింపు గురించిన తిరస్కరణ ఉత్తర్వుల పైన ప్రస్తుత అప్పీలు వేయుట జరిగినది.

3. ప్రాజ్ఞ ప్రిన్సిపాల్ స్పెషల్ జడ్జి, సి.బి.ఐ, కేసులు, హైదరాబాద్, సమక్షం నందు, సి.సి.నెంబర్.12/2013 నందలి చార్జిషీట్ సంబంధిత కేసు నందు ప్రస్తుత అప్పీలుదారుడు నెంబర్.3 గా ఉన్నాడు. అవినీతి నిరోధక చట్టంలో లోబడిన సెక్షన్ 420, 409, ఐ.పి.సి, చదువబడిన 120 (బి) మరియు 13(1)(సి) మరియు (ఎస్)తో చదువబడిన సెక్షన్లు 9,12,13(2) ద్వారా శిక్షార్హమైన నేరములపై, 13-05-2013 ఉత్తర్వుల ద్వారా నేరారోపణలకు జవాబు కోరుతూ, ట్రయల్ కోర్టు అప్పీలుదారుని ఆదేశించుట జరిగినది 07-06-2019 నాటి ఉత్తర్వుల ద్వారా అప్పీలుదారునికి బెయిల్ మంజూరైనది. కానీ, హైకోర్టు, ఆదేశముల వలన, అప్పీలుదారుడు ప్రతి శుక్రవారం నాడు, ట్రయల్ కోర్టు సమక్షములో హాజరుకావలిసి ఉండును. అప్పీలుదారు-అసలు నిందితుడు నెంబర్.3, యొక్క కేసు ఏమంటే అప్పీలుదారుడు 2013 నుండి ప్రతి శుక్రవారం రోజు ట్రయల్ కోర్టు సముఖంలో హాజరు అవుతున్నాడు.

3.1. అప్పీలుదారుడు, సెక్షన్ 205, సి.ఆర్.పి.సి.,కి లోబడిన, వ్యక్తిగత హాజరీ మినహాయింపు కోరుతూ ట్రయల్ కోర్టులో దరఖాస్తు చేయుట జరిగినది. అప్పీలుదారుని తరపున, తాను అనేక కంపెనీల బోర్డులో డైరెక్టర్ అని, కంపెనీ యొక్క వ్యాపార అత్యవసరములు దృష్ట్యా దైనందిక వ్యవహారముల నిర్వహణలలో ముందుగానే తీరిక లేకుండా ఉన్నానని సమర్పించుట జరిగినది. ప్రతి శుక్రవారం, ట్రయల్ కోర్టు ముందు హాజరు అవుటకు తాను ఢీల్లీ నుండి హైదరాబాద్‌కు ప్రయాణం చేయవల్సి ఉంటుందని, దానికి రెండు రోజులు తక్కువ కాకుండా వ్యవధి తీసుకుంటుందని కూడా అప్పీలు దారుని తరుపున సమర్పించుట జరిగినది. అందువలన, అప్పీలుదారుని తరపున, వాదన ప్రకారం ప్రతి శుక్రవారం రోజున కేసు పోస్టింగ్ చేయుట వలన, కలుగుతున్న నిరాటంకమైన ఆర్థిక నష్టాలకు, అదనంగా వ్యాపార నిర్బంధములు ఎదుర్కొనుటలో అనవసర ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొనుట జరిగినది. ఈ సందర్భంలో, తన వకీలు శ్రీ భరధ్వాజ్ రెడ్డిని, తన తరపున హాజరు అవుటకు అనుమతిస్తూ, తన వ్యక్తిగత హాజరీని మినహాయించాలని, అభ్యర్థించుట జరిగినది.

3.2 ప్రతివాది – సి.బి.ఐ.,చే ఇటువంటి దరఖాస్తు వ్యతిరేకించబడినది. ట్రయల్ కోర్టు ముందు తన వ్యక్తిగత హాజరీని మినహాయింపు కోరుతూ, వాది సమర్పించిన ఆధారములు సంగతమైనవి కావని, మరియు అవి గౌరవ ట్రయల్ కోర్టు ముందు సి.ఆర్.పి.సి., సెక్షన్ 205కి లోబడి హాజరీ మినహాయింపుకు ఆధారము కాజాలదని సి.బి.ఐ. తరపున సమర్పించుట జరిగినది. సి.బి.ఐ తరపున, వాది తీవ్రమైన ఆరోపణలు/నేరారోపణలు ఎదుర్కొంటున్నట్లుగా కూడా, వాదించుట జరిగినది. గౌరవనీయ, సి.బి.ఐ కేసుల, ప్రిన్సిపాల్ స్పెషల్ జడ్జి, హైదరాబాద్, అటువంటి అప్లికేషన్‌ను తిరస్కరించుట జరిగినది. గౌరవ ట్రయల్ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై బాధితుడైన వాది, హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయుట జరిగినది. ప్రశ్నించబడిన జడ్జిమెంట్ మరియు ఉత్తర్వుల ద్వారా, అటువంటి అప్లికేషన్‌ను కొట్టి వేసి, గౌరవ ట్రయల్ కోర్టు ఉత్తర్వులను స్థిర పరుస్తూ, ట్రయల్ కోర్టు ముందు ఆయన వ్యక్తిగత హాజరీకి మినహాయింపు తిరస్కరించబడినది. అందువలన ప్రస్తుత అప్పీలు వచ్చినది.

4. శ్రీ ముకుల్ రొహత్గి మరియు శ్రీ నీరజ్ కిషన్ కౌల్, గౌరవ అనుభవజ్ఞ న్యాయవాదులు, వాది తరపున హాజరై, తీవ్రమైన వాదనలు వినిపిస్తూ, ప్రస్తుత కేసు యొక్క వాస్తవములు, పరిస్థితుల దృష్ట్యా, వాది యొక్క వ్యక్తిగత హాజరీ మినహాయింపు కొరకు సమర్పించిన అభ్యర్థనలను తిరస్కరించుటలో, హైకోర్టు మరియు గౌరవ ట్రయల్ కోర్టు ఉపేక్షించ తగని పొరపాటు చేసినారని, వాదించుట జరిగినది.

4.1 గౌరవ అనుభవజ్ఞ న్యాయవాదులు, వాది తరపున, ఉద్రేక పూర్వకమైన రీతిలో, వాది 2013 సంవత్సరముల నుండి ప్రతి శుక్రవారం రోజు గౌరవ ట్రయల్ కోర్టు ముందు హాజరువుతున్నట్లుగా, మరియు ఛార్జి-షీటు ముందుగానే వేసిన్నట్లుగా, వాదన సమర్పించినారు. అదే ఎఫ్.ఐ.ఆర్. మీద 13 ఛార్జి-షీట్లు ఈ కేసులో ఉన్నట్లు, మరియు అనేక మంది నిందితులు ఉన్నట్లు కూడా చెప్పుట జరిగినది. ట్రయల్ కోర్టు సమక్షంలో వాది యొక్క వ్యక్తిగత గైర్హాజరీ, మరియు సడలింపు అనుమతి లభించిన పక్షంలో, విచారణ వ్యవహార క్రమంలో అడ్డురానని, వకీలు ద్వారా హాజరువుతానని, మరియు తన గైర్హాజరీలో సాక్ష్యము నమోదుకు

తాను వ్యతిరేకించనని హామీ సమర్పించుటకు వాది, సిద్ధమని అంగీకరించునని, తెలియ పరిచెను. గౌరవ ట్రయల్ కోర్టు సమక్షానికి, ఎప్పుడు అవసరమైనా, ఆజ్ఞాపించినా హాజరుఅవుతానని, వాది తరపు తెలియపర్చబడినది. ఏ ఇతర నిబంధనలు, సరియైనవని, అర్హమైనవని భావించి, ఈ కోర్టు విధించిన సందర్భంలో తాను సిద్ధమని, అంగీకారమేనని, బద్ధుడై వారి పక్షమున, అదనంగా సమర్పించుట జరిగినది.

4.2. ఇదే ఎఫ్.ఐ.ఆర్. నుండి వచ్చిన కేసులలోని, నింధితులలో ఇద్దరు నిందితులకు, వారిద్దరూ, హైదరాబాద్ నివాసులు ఐనప్పటీకి, వారి వ్యాపార వ్యవహారాల ఆధారంపై, వారికి వ్యక్తిగత హాజరీ విషయంలో, ఇంతకు పిమ్మటే, శాశ్వత మినహాయింపు, గౌరవ ట్రయల్ కోర్టు, అనుమతించినట్లుగా, వాది తరపున, అదనంగా గౌరవ న్యాయవాది తెలియపర్చుట జరిగినది.

4.3 ప్రతి శుక్రవారం రోజున, గౌరవ ట్రయల్ కోర్టులో తన హాజరీకి మినహాయింపు కోరుతూ చేసిన అభ్యర్థనను, బలపరిచే విధంగా ఉన్న, ఈ కోర్టు యొక్క (2001) 7 ఎస్.సి.సి., 401లోని, **భాస్కర్ ఇండస్ట్రీస్ లిమిటెట్ మరియు వి. భివానీ డెనిమ్ మరియు అప్పేరల్స్ లిమిటెడ్ మరియు** (2018) 4 ఎస్.సి.సి 608 లోని **రామేశ్వర్ యాదవ్ మరియు స్టేట్ ఆఫ్ బీహర్** నిర్ణయములను వాది తరపున న్యాయవాది ప్రస్తుతించుట జరిగినది.

4.4 పైన తెలిపినటువంటి అభ్యర్థనలు చేస్తూ మరియు పైన చెప్పినటువంటి ఈ కోర్టు యొక్క తీర్పులపై ఆధారంగా చేసుకొని, ప్రస్తుత అప్పీలును తనకు అనుకూలంగా స్వీకరించవల్సిందిగా, తత్ఫలితంగా వాది సమర్పించిన, తన ట్రయల్ కోర్టు ముందు హాజరీకి మినహాయింపు కోరుతూ తన ప్రార్థనను స్వీకరించవల్సిందని అభ్యర్థన.

5. ప్రస్తుత అప్పీలును, గౌరవ ఎ.ఎస్.జి., శ్రీ విక్రమ్‌జిత్ బెనర్జీ, ప్రతివాది –సి.బి.ఐ., తరపున తీవ్రంగా వ్యతిరేకించుట జరిగినది.

5.1. ప్రతివాది–సి.బి.ఐ., తరపున, విజ్ఞులు, ఎ.ఎస్.జి., శ్రీ బెనర్జీ, అతి తీవ్రమైన వాదన వినిపిస్తూ , ట్రయల్ కోర్టు ముందు వ్యక్తిగత హాజరీ అవుటకు, తన వ్యాపార లావాదేవీలు, వాణిజ్య వ్యవహారాలలో మునిగి ఉండు కారణం రీత్యా తనకు అసౌకర్యంగా ఉందని తెలియపర్చు కారణములు, తాను ట్రయల్ కోర్టు ముందు వ్యక్తిగత హాజరీ మినహాయింపు కోరుటకు సమర్పించిన కారణములు, సెక్షన్ 205 సి.ఆర్.పి.సి., లోబడి దరఖాస్తుకు, సరియైనవి కావని, గౌరవ ట్రయల్ కోర్టు మరియు హైకోర్టు సరిగానే నిర్ణయించినని, చెప్పుట జరిగినది.

5.2. విజ్ఞులు, ఎ.ఎస్.జి., శ్రీ బెనర్జీ, తదుపరి వాదన, ట్రయల్ కోర్టు ముందు, వాది యొక్క వ్యక్తిగత హాజరీకి మినహాయింపు ఇచ్చిన పక్షంలో, అటువంటి మినహాయింపు అనుమతించిన సందర్భంలో, తదుపరి విచారణను తాను సహకరించకపోవచ్చునని, మరియు విచారణలో జాప్యం జరుగవచ్చని, హైకోర్టు అతి స్పష్టంగా గుర్తించినట్లు ఆయన తన వాదన వినిపించినారు. వాది–నిందితుడు మరియు ఇతరులు, రాష్ట్రం మరియు దేశం యొక్క ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగించు అతి తీవ్ర నేరములలో పాల్గొన్నారని, వాదించినారు. అందువలన, విచారణ అతి శీఘ్రంగా ముగించవలసి ఉన్నది. విచారణ నిర్వహణ, విషయంలో మరియు ముగించు విషయంలో, వాది మరియు ఇతర నిందితుల యొక్క ప్రవర్తన, సవాలు చేయబడిన తీర్పు మరియు హైకోర్టు ఉత్తర్వులలో ప్రత్యేకమైన పరిగణన, చేయబడినవని, సమర్పించుట జరిగినది. ట్రయల్ కోర్టు ముందు వాది హాజరవుట విషయంలో తన కేసు పరిశీలనార్హమైన నిర్ధారించలేకపోయినారని, అందువలన, చెప్పబడినది.

5.3. అప్పీలుదారుల పక్షాన వాదించిన విజ్ఞన్యాయవాది, ఆధారవడిన, ఈ కోర్టు యొక్క తీర్పులైనటువంటి (పైన చెప్పబడిన) **భాస్కర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మరియు రామేశ్వర్ యాదవ్** విషయం సంబంధించి అవి ప్రస్తుత కేసులోని విషయములను, కేసులోని వాస్తవములు అందు చేరియున్న నేర తీవ్రత మరియు గంభీరతకు, వాటిని అన్వయింపలేమని, విజ్ఞ ఎఎస్‌జి, ప్రస్తుతించినారు. మరియు (పైన చెప్పబడిన) **భాస్కర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,** లోని తీర్పు, సెక్షన్ 138, నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఏక్టు లోబడిన, నేర సంబంధిత కేసు అని, **రామేశ్వర్ యాదవ్** (పైన చెప్పబడిన) లోని తీర్పు వరకట్న నిషేదిత చట్టం క్రింద సెక్షన్ 498-ఎ మరియు సెక్షన్ 4కి లోబడిన కేసు అని చెప్పబడినది. ఈ కారణంగా, ప్రస్తుత అప్పీల్‌ను కొట్టి వేయాలని ప్రార్థన.

6. సంబంధిత కక్షిదారుల పక్షాన ప్రాజ్ఞ న్యాయవాదుల వాదన, సుదీర్ఘముగా వినుట జరిగినది. తొలుత గుర్తించవల్సినది ఏమనగా, వాది ప్రతీ శుక్రవారం రోజు గౌరవ ట్రయల్ కోర్టు సమక్షంలో హాజరు కావల్సి ఉన్నది, మరియు ఆ విధంగా అప్పీలుదారుడు, ప్రతి ఒక్క శుక్రవారం రోజున, ట్రయల్ కోర్టు సమక్షానికి 2013 నుండి హాజరు వేసుకుంటున్నారు. రికార్డులో, అప్పీల్ దారుడు, విచారణకు జాప్యము కలుగ చేసినట్లు, ఎటువంటి సందర్భంలో, గుర్తింపబడలేదు. తన న్యాయవాది ద్వారా ప్రాతినిధ్యము వహిస్తూనే ఉన్నారు. అప్పీలుదారుడు ఢిల్లీ శాశ్వత నివాసి, అనేక కంపెనీల బోర్డులో డైరెక్టర్‌గా ఉన్నారు. ఢిల్లీ నుండి హైదరాబాద్ సుమారు 1500 కి.మీ. దూరంలో ఉన్నది. ఆ కారణంగా గౌరవ ట్రయల్ కోర్టులో ప్రతి శుక్రవారం రోజున వ్యక్తిగత హాజరును మినహాయింపు కోరుట జరిగినది సి.ఆర్.పి.సి.,సెక్షన్ 205కి లోబడిన దరఖాస్తు సమర్పించినారు, మరియు ప్రతి వాయిదాకు తన న్యాయవాది శ్రీ భరద్వాజ్ రెడ్డి హాజరవుతారని, తాను ఎటువంటి వాయిదాలు తన పక్షాన కోరబోరని చెప్పియున్నారు. **భాస్కర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్** (పైన చెప్పబడిన) మరియు **రామేశ్వర్ యాదవ్** (పైన చెప్పబడిన) కేసు విషయంలో, ఈ కోర్టు సెక్షన్ 205, సి.ఆర్.పి.సి.కి లోబడిన దరఖాస్తు యొక్క, అవకాశము, పరిధులను పరిశీలించు సందర్భము ఏర్పడినది. భాస్కర్ ఇండస్ట్రీస్ విషయంలో, ఈ కోర్టు గమనించింది ఏమంటే, న్యాయం యొక్క శ్రేయస్సు దృష్ట్యా, కోర్టు కనుక సంతృప్తి చెందినట్లయితే, కోర్టు ముందు నిందితుడి వ్యక్తిగత హాజరీని బలవంతము చేయవలిసిన

అవసరం లేదు మరియు కోర్టుకు హాజరీని మినహాయించు అధికారము కలదు. అనేక కారణాల దృష్ట్యా, వింతకలిగించు కేసులో, కోర్టు ముందు నిందితుడి వ్యక్తిగత హాజరీని బలవంతముగా చేయటను అతి క్రూరమైనదిగా కోర్టు భావించినట్లయితే, పైన చెప్పిన తీర్పులో, ఈ కోర్టు గమనించినది ఏమనగా, నేరారోపణ విచారణ ఎదుర్కొంటున్న అట్టి నిందితునకు, ఈ కోర్టు ఊరట సమకూర్చవచ్చును. పైన చెప్పబడిన తీర్పులో ఈ కోర్టు, సాధారణ నియమం ప్రకారం, నిందితుడి సమక్షంలో సాక్ష్యం తీసుకొనవల్సి ఉంటుందని, గుర్తించుట మరియు నిర్ణయించుట జరిగినది. ఏమైనప్పటికీ, నిందితుడు గైర్హాజరీలో కూడా, కోర్టులో ఆయన పక్షాన తన న్యాయవాది తప్పక హాజరై వుండాలి, అది కూడా తనను కోర్టు సమక్షానికి హాజరీ మినహాయింపు అనుమతించినపుడు మాత్రమే. పేరాలు 14,17,18, మరియు 19 లలో, ఈ కోర్టు గుర్తించి మరియు ఈ క్రింది విధంగా నిర్ణయించుట జరిగినది :

> " 14. సాధారణ రూల్ ప్రకారం, నిందితుడి సమక్షంలో సాక్ష్యం తీసుకొనవలెను.కానీ అతని న్యాయవాది కోర్టులో హాజరు కావాలి, మరియు నిందితుడు కోర్టులో హాజరీకి మినహాయింపు అనుమతి ఉన్న సందర్భంలో మాత్రమే అటువంటి సాక్ష్యం నిందితుడి గైర్హాజరీలో కూడా క్రిమినల్ కోర్టు యొక్క, క్రిమినల్ న్యాయపాలన ప్రాధమిక ఉద్ధేశ్యమై వుండాలి. దీని నిమిత్తం, కోర్టు యొక్క కేసు సంబంధిత నిర్వహణ వ్యవహారముల పురోగతిని రిజిస్టర్ చేయవలెను. నిందితుడి కోర్టులో హాజరీ, తనను కేవలం కోర్టులో చూచుట కొరకు మాత్రమే కారాదు. కోర్టు విచారణ కొనసాగించుటకు సాయపడుటకు మాత్రమే, నిందితుడి కోర్ట్ గైర్హాజరీలో కూడా, కోర్టు విచారణ పురోగతి సాధించినట్లయితే, ఒక కేసులో ఒక నిందితుడు, తనను తాను కోర్టులో హాజరీ అగుట నిమిత్తం తాను ఎదొర్కొను ఇబ్బందుల పరిమాణమును బట్టి, దానిని పరిగణలోనికి కోర్టు తప్పకుండా తీసుకొనవచ్చును.

17. అందుచేత, సముచితమైన కేసుల విషయంలో మేజిస్ట్రేట్, నిందితుడు మొదటి హాజరీ విషయంలో కూడా, తన న్యాయవాది ద్వారా అనుమతించుటకు అధికారం కలిగివుండును వ్యక్తిగత హాజరీకి మినహాయింపు పొందియున్న నిందితుడి, విషయంలో, మేజిస్ట్రేట్, నిందితుడి న్యాయవాది ద్వారా చేసిన ప్రార్థనను రికార్డు చేయుటకు, అధికారము కలిగి యుండును. కోడ్ నందలి సెక్షన్ 317ను పైన చెప్పిన సమగ్ర దృష్టితో చూడవలసి ఉన్నది, ఎందువలనంటే, కేసు విచారణలోని తదుపరి చర్యల కొరకు కూడా కోర్టుకు, నిందితుడి వ్యక్తిగత హాజరీని మినహాయించు విషయంలో, అధికారము కలదు (తను, న్యాయవాది ద్వారా కేసులో ప్రాతినిధ్యము వహించియున్న యెడల) ఏది ఏమైనా, అటువంటి పరిస్థితులలో కోర్టు తీసుకొనవల్సిన జాగ్రత్తలు ఏమనగా, తాను, అటువంటి కేసులలో తాను నిందితుడను విషయంలో తన గుర్తింపును తాను వివాద పర్చనని కోర్టు సంతృప్తి కలిగించు విధంగా హామీని ఇచ్చిన పక్షంలో మరియు, తన న్యాయవాది తన తరపున కోర్టులో హాజరౌనని, మరియు తన గైర్హాజరీలో సాక్ష్యము తీసుకోనుటకు అభ్యంతర పర్చనని తెలిపిన నిందితునకు మాత్రమే అట్టి సౌలభ్యత అనుమతించవలెను. సాక్ష్యులను విచారించుటతో కలిసి, తదుపరి కేసు నిర్వహణ పురోగతి కొరకు అటువంటి జాగ్రత్తలు అవసరము.

18. న్యాయబద్ధమైన ఒక ప్రశ్న అడగవచ్చును – నిందితుడు నియమించిన (తన వ్యక్తిగత హాజరీ మినహాంపు కల్గిన) న్యాయవాది హాజరు కాని సందర్భంలో లేక న్యాయవాది కేసు నిర్వహణలో సహకరించని సందర్భంలో, ఏమి జరగవచ్చును ? అటువంటి అనుకోని పరిస్థితుల విషయంలో చట్టసభలు జాగ్రత్తలు తీసుకున్నదని, మనం గుర్తించగలం విచారణలో ఏ దశలోనైనా, నిందితుడి వ్యక్తిగత హాజరీకి, తన విచక్షణలో, మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఇవ్వవచ్చునని, సెక్షన్ 205(2) చెప్పుచున్నది. విచారణలో, ఎదేని తదుపరి దశలో, వ్యక్తిగత హాజరీకి ఆదేశమిచ్చు, విచక్షణ మేజిస్ట్రేట్‌కు సెక్షన్ 317(1)లోని ఆఖరి అంగము, కల్పించు చున్నది. అటువంటి హాజరీని నిర్బంధముగా చేయుటకు ఇతర చర్యలు కూడా ఆయన తీసుకొన వచ్చును.

19. అందుచేత, పరిస్థితి ఈ క్రింది విధంగా పరిష్కార మగును : సమన్లు కేసు విషయంలో, నిందితుడి వ్యక్తిగత హాజరీని మినహాయించుటను, పూర్తి కేసు పర్యాంతము లేక అటువంటి విచారణలో ఏదేని ఒక దశలో గాని, ఒక వేళ, వ్యక్తిగత హాజరీ, అతనికి అత్యంత భాధాకారము, విపత్కరమౌతుందని, గుర్తించిన ఎడల మరియు దానితో పోల్చినట్లయితే వచ్చు లాభదాయకత స్వల్పమైతే అట్లు అనుమతించుటను మేజిస్ట్రేట్‌ను తన

అధికారమునకు లోబడి తన న్యాయ విచక్షణకు లోబడి ఉన్నది. నిందితుడు దూర ప్రాంతము నివాసి అయినచో, లేక వ్యాపారంలో ఉన్నట్లయినా, లేక వేరేదైనా భౌతిక లేక ఇతర మంచి కారణముల రీత్యా, నిందితుడి వ్యక్తిగత హాజరీ మినహాయింపు, కేవలం న్యాయం యొక్క శ్రేయస్సు దృష్ట్యా సమంజసమేనని, మేజిస్ట్రేట్ భావించినట్లయితే, అతి అరుదైన కేసులలో మాత్రమే తన విచక్షణాధికారం వినియోగించవచ్చును. ఏది ఏమైనప్పటికి మేజిస్ట్రేట్, అటువంటి సౌలభ్యం నిందితునకు అనుమతించిన సందర్భంలో, పైన చెప్పబడిన జాగరూకతలు వ్యవహారికంగా తీసుకొనవలెను. మనం పునరుద్ఘాటించవలిసినది ఏమనగా, అధీకృత వకీలు ద్వారా మేజిస్ట్రేట్‌కు, తన వ్యక్తిగత హాజరీ మినహాయింపు కొరుతూ నిందితుడు కోరినచో, అన్ని విషయములు పరిశీలించి, ముందుకు వెళ్లేముందు తగినట్లు ఉత్తర్వులు ఇవ్వవలెను. " ప్రస్తుత కేసులో ఆరోపించిన నేరముల కన్నా, ఈ కోర్టు ముందు ఉన్న, పైన చెప్పబడిన రెండు కేసులలోని ఆరోపణలు తక్కువ తీవ్రత కల్గినవి. ఏది ఏమైనా, ( పైన చెప్పబడిన ) భాస్కర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కేసులో ఈ కోర్టు గుర్తించిన మినహాయింపు కొరకు సూత్రములు, ప్రస్తుత కేసులోని వాస్తవములను అన్వయించ వచ్చును మరియు అప్పీలుదారుని హామీ సమర్పించిన పిదప, దాని వలన న్యాయం యొక్క శ్రేయస్సును కాపాడవచ్చును, మరియు తీర్పు యొక్క ముగింపుకు, అట్టి మినహాయింపు, వలన ఫలితం ఏవిధమైన ప్రభావము చూపరాదు. ఈ దశలో, ఏ సందర్భంలోనైనా, అప్పీలు దారుడు, విచారణకు ఆటంకము / జాప్యం చేయు ప్రయత్నం చేసినట్లు రికార్డులో పేర్కొన్న విషయం ఉన్నది లేనిది గుర్తించవలసిన అగత్యమున్నది. ఈ దశలో, ఇదే ఎఫ్.ఐ.ఆర్.లోని ఇతర ఇద్దరు సహ-నిందతులకు మినహాయింపు కొరకు దరఖాస్తులు ఒకే విధమైన ఆధారములపై ఒకటి హైకోర్టు ద్వారాను, మరియు ఇంకొకటి ట్రయల్ కోర్టు ద్వారాను, మినహాయింపును అనుమతి పొందియున్న, విషయం గుర్తించవల్సిన అగత్యమున్నది.

7. పైన చెప్పిన విషయం దృష్ట్యా మరియు, పైన చెప్పడిన కారణముల దృష్ట్యా, కేసు యొక్క వాస్తవములు, మరియు పరిస్థితుల దృష్ట్యా, ప్రస్తుత అప్పీలు అనుకూలముగా తీర్పు చెప్పబడినది. సవాలు చేయబడిన హైకోర్టు మరియు ట్రయల్ కోర్టు మరియు ఉత్తర్వులు, ద్వారా,అప్పీలుదారుని సి.ఆర్.పి.సి, సెక్షన్ 205 లోబడి సమర్పించినది తిరస్కరించడగా, వాటిని ఈ విధంగా రద్దు చేయబడి, తత్ఫలితంగా, అప్పీలుదారుని ట్రయల్ కోర్టు ముందు, అన్ని వాయిదా తేదీలకు హాజరు మినహాయింపు, మరియు తన న్యాయవాది శ్రీ భరద్వాజ్‌రెడ్డి

ద్వారా, తన పక్షాన హాజరువుటను, అప్పీలుదారుని ధరఖాస్తు ఈ క్రింది షరతులపై, అనుకూలముగా స్వీకరించడినది:

(1) గౌరవ ట్రయల్ కోర్టుకు, తాను, కేసులో తన గుర్తింపును వివాదపర్చనని, మరియు అనుమతి పొందిన తన తరపున న్యాయవాది, శ్రీ భరద్వాజ్ రెడ్డి, ప్రతి తేది నాటి విచారణకు హాజరుకాగలరని, తన గైర్హాజరీలో సాక్ష్యము రికార్డు చేయుటను, మరియు తన పక్షాన గాని మరియు / తన న్యాయవాది శ్రీ భరద్వాజ్ రెడ్డి గాని, వాయిదా కోరబోరని, అప్పీలుదారుడు హామీ సమర్పించవలెను.

(2) నేరారోపణలు కూర్చు నిమిత్తము, మరియు ఇతర విచారణ తేదీల కొరకు, ఎప్పుడైనా, గౌరవ ట్రయల్ కోర్టు, తన హాజరీని కోరినట్లయితే, అప్పీలుదారుడు హాజరుకావలెను.

(3) అప్పీలుదారుని తరపున ప్రాతినిధ్యము వహించవల్సిన న్యాయవాది, శ్రీ భరద్వాజ్ రెడ్డి, ప్రతి వాయిదాకు గౌరవ ట్రయల్ కోర్టు ముందు హాజరు విషయంలో, విఫలమైన ఎడల మరియు లేక ఎట్టి వాయిదాను, అప్పీలుదారుని తరపున కోరినట్లయితే మరియు / లేక అప్పీలుదారుడు మరియు / లేక అతని న్యాయవాది విచారణ జాప్యానికి ప్రయత్నం చేసినట్లు గౌరవ ట్రయల్ కోర్టుకు అభిప్రాయపడిన సందర్భంలో, సెక్షన్ 205 (2), సి.ఆర్.పి.సి.,కి లోబడి, గౌరవ ట్రయల్ కోర్టు, తన అధికార వినియోగము చేయగలరు, మరియు అప్పీలుదారుని, ప్రతి వాయిదాకు హాజరుకావలెనని ఉత్తర్వులు ఇవ్వవచ్చును.

పైన చెప్పబడిన షరతుల పై, ప్రస్తుత అప్పీలు తీర్మానించబడినది.

.....జె

( అశోక్ భూషన్ )

.....జె

( ఎమ్.ఆర్.షా )

కొత్తఢిల్లీ,

డిసెంబర్ 16, 2019,

**గమనిక** :

స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు అతడు / ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలము ఆంగ్లము గల తీర్పు ప్రామాణికమైనది.